1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 22 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 4 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 22 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 4 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-

# కాకినాడ పోర్టులో స్టెల్లా షిప్ సీజ్





కేబినెట్‌లో చర్చకొచ్చిన ఇదే అంశం.. ట్రెండింగ్ లో "సీజ్ ద షిప్"

జాతీయస్థాయిలో సంచలనమైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు

కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లై, పోర్ట్, కస్టమ్స్ అధికారులతో మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు

'పవన్' స్టామినాకి ఇదొక మచ్చుతునక అంటున్న విశ్లేషకులు



**అమరావతి:**

ఎట్టకేలకు కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న స్టెల్లా షిప్ సీజ్ అయిపోయింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనిఖీల తర్వాత ప్రభుత్వ అధికార యంత్రాంగం కదిలింది. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఐదు శాఖల అధికారులతో కలిపి మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు చేశారు. రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లై, పోర్ట్, కస్టమ్స్ అధికారులతో ఈ కమిటీని టీం ఏర్పాటు చేశారు. రేషన్ బియ్యం విషయంలో అధికారుల వైఫల్యం ఉందని తేల్చారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తక్షణమే స్టెల్లా షిప్ ను సీజ్ చేశారు. మరోవైపు రేషన్ బియ్యం అక్రమ రవాణాపై దర్యాప్తు చేస్తున్నారు. గోడౌన్ నుంచి షిప్ వరకు బియ్యం ఎలా తరలించారో తేలుస్తామని కలెక్టర్ చెబుతున్నారు.

**ఆరోజు చెలరేగిన 'పవన్ తుఫాన్':**

కాకినాడ తీరంలో ఇటీవల డిప్యూటీ సీఎం "పవన్ తుఫాన్" చెలరేగిన సంగతి తెలిసిందే. పేదలకు చెందాల్సిన బియ్యాన్ని కాకినాడ పోర్ట్ కేంద్రంగా కొంతమంది స్మగ్లింగ్ చేస్తున్నారంటూ పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కొండబాబుతో పాటు అధికారులపైనా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఈ అంశం ఎక్కడ చూసినా నెట్టింట వైరల్ గా మారింది. కాకినాడ పోర్టును అక్రమాలకు అడ్డాగా, స్మగ్లింగ్ కు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారంటూ జనసేనాని నిప్పులు చెరిగారు. రేషన్ బియ్యం, గంజాయి, ఆయిల్ మాఫియా వెనుక ఎవరున్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా... ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి బియ్యం ఉచితంగా అందిస్తోందని తెలిపారు. దీనికోసం కిలోకు రూ.43.50 ఖర్చవుతోందని.. అయితే ఈ బియ్యం స్మగ్లర్ల చేతిలోకి వెళ్లిపోతోందని.. వీటిని ఆఫ్రికా దేశాల్లో కేజీ రూ.70కి అమ్ముకుంటూ కోట్లు గడిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా... 640 టన్నుల రేషన్ బియ్యాన్ని కలిగి ఉన్న నౌకను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా... "సీజ్ ద షిప్" అంటూ పవన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన వీడియో బైట్ నెట్టింట వైరల్ గా మారింది. "సీజ్ ద షిప్" అనే చిన్న పదం ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ గా మారింది. కొన్ని వేల పోస్టులతో ఇప్పుడు ఈ పదం 'ఎక్స్' లో దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో ట్రెండింగ్ లో ఉంది. ఇది పవన్ స్టామినాకు ఓ మచ్చు తునక అనే చర్చను విశ్లేషకులు కొనసాగించడం గమనార్హం. - మిగతా3లో

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని నిర్ణయం

పండుగ వాతావరణంలో మెగా పిటిఎం నిర్వహణ

చాగంటి సూచనల మేరకు నైతిక విలువలపై పాఠ్యాంశాలు

పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యపై మంత్రి లోకేష్ సమీక్ష



**అమరావతి**

రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో హాజరు శాతం, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం మంత్రి నారా లోకేష్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... - మిగతా3లో



## సీఈసీ, ఈసీ నియామకాలపై పిటిషన్ బెంచ్ నుంచి తప్పుకున్న సీజేఐ జస్టిస్ ఖన్నా..!

- సెక్షన్-7 అమలుపై స్టే విధించాలంటూ ఓ ఎన్జీవో సహా ఇతర సంస్థలు పిటిషన్‌ను దాఖలు
- శీతాకాలం విరామం తర్వాత కేసును సుప్రీంకోర్టులోని మరొక బెంచ్ విచారిస్తుంది
- అప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సహా స్వచ్ఛంద సంస్థలు స్పందన చెప్పాలి

## నిర్మించని గృహాలన్నీ రద్దు



ఏపీ మారిటైమ్ పాలసీకి కేబినెట్ ఆమోదం... పీఎం ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలుకు కేబినెట్ ఆమోదం

సమీకృత పర్యాటక పాలసీ 2024-29కి ఆమోదం

2024-29 స్పోర్ట్స్ పాలసీలో మార్పు చేర్పులపై చర్చించడంతో పాటు ఆయుర్వేద, హెూమియోపతి మెడికల్ ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకులో ఆమోదం

ఐటీ, గ్లోబల్ కేపబులిటీ సెంటర్స్ పాలసీకి కేబినెట్ ఆమోదం

రాజధాని అమరావతిలో 11వేల 471 కోట్లతో పనులు చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం



*సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం అయింది. ఈ సమావేశంలో 10 అంశాలపై కేబినెట్‌లో కీలకంగా చర్చించారు. పలు పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 3గంటల పాటు సమావేశం సాగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. "ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ గ్లోబల్ కాంపిటేటివ్ సెంటర్స్ పాలసీ 2024-29కి ఆమోదం తెలిపాం. 2047లో భాగంగా ఒక కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త లక్ష్యాల సాధనకు ఈ పాలసీ ఉపయోగపడుతుంది. ప్రభుత్వం కో వర్కింగ్ స్పేస్‌లు, నైబర్ వర్కింగ్ స్పేస్‌లు క్రియేట్ చేయాలని నిర్ణయం. వర్క్ ఫ్రం హెూంకు ఈ విధానం ఎంతో ఉపయోగపడనుంది. ఇలా స్పేస్‌లు డెవలెప్ చేసే వారికి ఇన్సెంటివ్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.*



**అమరావతి**

కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జలవనరుల శాఖలో జీవో 62 అమలుపై కేబినెట్?లో చర్చించగా, గిరిజన ప్రాంతాల్లో ప్రధాన మంత్రి అవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలుకు ఆమోదం తెలిపింది. గత ఐదేళ్లలో అసలు నిర్మించని గృహాలను రద్దు చేసే అంశంపైనా మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమీకృత పర్యాటక పాలసీ 2024-29కి కేబినెట్ ఆమోదం తెలియజేసింది. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో మార్పు చేర్పులపై చర్చించడంతో పాటు ఆయుర్వేద, హెూమియోపతి మెడికల్ ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకులో ఆమోదం తెలిపారు. డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహించేందుకు ప్రతిపాదనపైనా చర్చించారు. ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గ్లోబల్ కేపబులిటీ సెంటర్స్ పాలసీ 4.0పై చర్చించి ఆమోదించారు. ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీ,

- మిగతా3లో

## సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా

త్వరలో కొత్త నోటిఫికేషన్

గురువారం నుంచి జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ వాయిదా

కలెక్టర్లకు సమాచారం పంపిన ప్రభుత్వం

**అమరావతి**

రాష్ట్రంలో గురువారం జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు కలెక్టర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం సమాచారం పంపింది. ఇటీవల వచ్చిన తుపాను, భారీ వర్షాల కారణంగా సాగునీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేస్తునట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. తదుపరి నోటిఫికేషన్ తేదీని త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. ప్రస్తుత షెడ్యూలు ప్రకారం ఎన్నికలు ఈనెల 8న జరగాల్సి ఉంది. డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఈ నెల 11న, ప్రాజెక్టు కమిటీలకు ఈ నెల 14న ఎన్నికలు జరగాల్సి ఉంది.తప్పులతడకగా ఓటర్ల జాబితా : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీటి - మిగతా3లో

### రోగాన్ని కనిపెట్టారు సరే.. చికిత్స చేసేదెవరు

- సమైక్యంగా ఉంటేనే బలంగా ఉంటాం అనే నినాదాన్ని అమలు చేయాలని ఖర్గే ప్రతిపాదించినప్పటికీ.
- పార్టీలో నేతల మధ్య విబేధాలను పక్కనపెట్టి.. అందరినీ ఏకతాటిపైకి ఖర్గే తీసుకురాగలరా
- సమైక్యంగా ఉంటే బలంగా ఉంటామంటూ ఖర్గే ఇచ్చిన నినాదాన్ని హస్తం పార్టీ నేతలు ఎంతవరకు ఫాలో అవుతారనేది వేచి చూడాలి.

# నిర్మించని గృహాలన్నీ రద్దు

-మొదటిపేజీ తరువాయి

ఏపీ మారిటైమ్ పాలసీలకు కూడా కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించింది.

కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకి వెల్లడించారు. దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు మార్చేలా కొన్ని విధానాలకు ఆమోదం కేబినెట్ తెలిపిందని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఐటీ, గ్లోబల్ కేపబులిటీ సెంటర్స్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలియజేసిందన్నారు. వర్కింగ్ స్పేస్, కో వర్కింగ్ స్పేస్, మానవ వనరుల అభివృద్ధికి ఈ విధానం తోడ్పడుతుందని, కో వర్కింగ్ స్పేస్‌లు అభివృద్ధి చేసే పెట్టుబడులకు ఈ పాలసీ తోడ్పాటు అందిస్తోందని చెప్పారు.

కో వర్కింగ్ స్టేషన్‌లతో పాటు మాల్స్, వాణిజ్య కేంద్రాలు కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. తిరుపతి, విశాఖ లాంటి ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా వీటికి అవకాశం ఉందని తెలిపారు. వర్క్ స్టేషన్‌లలో ఒక్కో సీట్ కోసం 2 వేల రూపాయల చొప్పున ప్రోత్సాహకాలు ఇచ్చేలా ఈ పాలసీ రూపకల్పన చేసినట్లు వివరించారు. ఐటీ క్యాంపస్‌లో వర్కింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పీపీపీ విధానంలో ఐదు టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు: ఏపీ గార్మెంట్స్, అపారెల్ పాలసీ 2024-29 కి కేబినెట్ ఆమోదముద్ర వేసిందన్నారు. 10 వేల కోట్ల పెట్టుబడులు సాధించేలా గార్మెంట్ పాలసీ రూపొందించామన్నారు. ఒక బిలియన్ డాలర్లు ఎగుమతి సాధించేలా నిర్ణయం తీసుకున్నామని, పీపీపీ విధానంలో 5 టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయడం ఈ విధానం లక్ష్యమని స్పష్టం చేశారు. వివిధ కేటగిరీల వారీగా ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందన్నారు. ఏపీ మారిటైమ్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. తీరంలో పోర్టులు, అనుబంధ పరిశ్రమలు వచ్చేలా ఈ కొత్త పాలసీ తోడ్పడుతుందని వివరించారు.

అమరావతికి కొత్త కళ - రూ.11,467 కోట్లతో అభివృద్ధి పనులు

మెగా షిప్ యార్డు నిర్మాణం: ఏపీలో 180 మిలియన్ టన్నులు కార్గో మాత్రమే ఎగుమతి అవుతోందన్నారు. షిప్ బిల్డింగ్?లోనూ ఏపీ మరింత అభివృద్ధి సాధించేలా నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఒక మెగా షిప్ యార్డు నిర్మాణం కోసం కూడా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. గత ప్రభుత్వం విధ్వంసకర నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు. మాజీ సీఎం నియోజకవర్గం పులివెందులతో పాటు డోన్ నియోజకవర్గాల్లో తాగునీటి వసతి కోసం నీటి ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద పట్టణ ప్రాంతాల్లో 6.41 లక్షల ఇళ్లు, గ్రామీణ ప్రాంతాలలో 1.90 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం ఆమోదం తెలిపిందన్నారు. ఏపీ పర్యాటక పాలసీ 2024-29కి ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈవీ పాలసీకి కూడా ఆమోదం తెలిపిందని, 30 వేల కోట్ల పెట్టుబడులకు అవకాశం కల్పించేలా పాలసీ రూపొందించామన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ 4.0 అమలుకు ఆమోదం తెలిపామన్నారు. వాట్సాప్ ద్వారా పౌర సేవలు ఇచ్చేలా ఆర్టీజీఎస్ 4.0 అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

అమరావతి పనులకు మంత్రివర్గం ఆమోదం: రాజధాని అమరావతిలో 11వేల 471 కోట్లతో పనులు చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. CRDA అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. గత ప్రభుత్వం మూడుముక్కలాట ఆడటంతో పాత టెండర్లు రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలవాల్సి రావడంతో 2 వేల 507 కోట్ల అదనపు భారం పడిందని మంత్రి నారాయణ తెలిపారు. అన్నింటినీ సరిచేసుకుని వచ్చే మూడేళ్లలో రాజధాని ప్రాంతంలో ముఖ్యమైన పనులన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

# పీఏల దగ్గరే... అంతా కేసుల ఉచ్చు

**శ్రీకాకుళం :** రాజకీయ నాయకులకు వ్యక్తిగత కార్యదర్శులు ఎంతో కీలకం. నేతల డెయిలీ రొటీన్, ఇతరాత్ర వ్యవహారాలన్నీ ఆ పీఏలే చూస్తుంటారు. అందుకే నాయకుల రాజకీయ జీవితంలో పీఏలు భాగమవుతుంటారు. సాధారణంగా ఆ పీఏలకు తెలియకుండా నేతల జీవితాల్లో ఏదీ జరగదు. అందుకే ఆ పీఏలను టార్గెట్ చేస్తూ గత ప్రభుత్వంలో ఆరోపణలు ఎదుర్కొన్న వైసీపీ నేతల గుట్టు బయటపెట్టడానికి కూటమి ప్రభుత్వం స్కెచ్ గీస్తున్నట్లు కనిపిస్తుంది. తాజాగా మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ వద్ద గతంలో ప్రభుత్వ పీఏగా చేసిన గొండు మురళి ఆస్తులపై ఏసీబీ రైడ్స్ నిర్వహించింది. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో శాఖ, శ్రీకాకుళం జిల్లాలో మొత్తం ఆరు చోట్ల సోదాలు నిర్వహించారు ఏసీబీ అధికారులు. కృష్ణ దాసు ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా ఉన్న సమయంలో సుదీర్ఘకాలం ఆయన వద్ద మురళీ పీఏగా పని చేశారు. కృష్ణ దాస్‌కి సన్నిహితుడిగా మెలిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు తన మాతృశాఖ అయిన వైద్య ఆరోగ్యశాఖలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని బుడితి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఓ సాధారణ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మురళీ ఆస్తుల వివరాలు చూస్తే కళ్లు తిరిగాల్సిందే. గొండు మురళికి చెందిన 20 ఎకరాలకు పైగా భూమి, విశాఖ, శ్రీకాకుళం సహా పలు ప్రాంతాల్లో పలు ప్లాట్లు, ఫ్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు, కిలో బంగారు ఆభరణాలు, 11.36 కిలోల వెండి వస్తువులు తదితరాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి మార్కెట్ విలువ రూ.70 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేశారు. ఆ ఆస్తులు మురళీ అక్రమార్జనా? లేకపోతే ఆయన ఎవరికైనా బినామీనా అన్న దానిపై విచారణ జరుగుతుందంట. ఇప్పటికే మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసు భూ రికార్డుల దహనం కేసులో నిందితుల కోసం పోలీసులు వేట కొనసాగిస్తున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఆయన పీఏలు శశికాంత్, తుకారం ఇళ్లలో సోదాలు చేసి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. పీఏ శశికాంత్ ఇంట్లో భారీగా దస్త్రాలు గుర్తించిన పోలీసులు.. నాలుగు బాక్సుల్లో కీలక దస్త్రాల స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ భయంతో పెద్దిరెడ్డి అధికారిక పీఏ తుకారాం ఇప్పటికే విదేశాలకు పారర్ అయినట్లు తెలుస్తోంది. మరో వైసీపీ నేత, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ కోసం పోలీసులు గాలిస్తున్నారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులకు సంబంధించిన కేసులో అవినాశ్‌రెడ్డి పీఏ బండి రాఘవరెడ్డి పరారీలో ఉన్నాడు. అతను దాఖలు చేసుకున్న ముందుస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. అతను అప్పటి ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్, అనిత, మంద కృష్ణమాదిగ, షర్మిల తదితరులపై వైసీపీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో అసభ్యకర పోస్టులు పెట్టారు. వాటిపై అందిన ఫిర్యాదుల మేరకు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ వర్రా రవీంద్రరెడ్డి, సజ్జల భార్గవ్‌రెడ్డి మరికొందరిపై పులివెందులలో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. అదే కేసులో బండి రాఘవరెడ్డి నిందితుడిగా ఉన్నాడు. ఆ క్రమంలో నేతల పీఏల వ్యవహారం పొలిటికల్ సర్కిల్స్‌లో హాటా టాపిక్‌గా మారింది. నేతల గురించి అన్ని విషయాలు తెలిసిన పీఏలను వ్యూహాత్మకంగానే టార్గెట్ చేస్తున్నారని.. వారిని టార్గెట్ చేసి పెద్ద చేపలకు గాలం వేయడానికి స్కెచ్ గీస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# విద్యుత్ బిల్లుల భారం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ వినియోగదారులపై కొత్త సర్దుబాటు భారం మొదలైంది. ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి అమోదంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ.6వేల కోట్ల సర్దుబాటు ఛార్జీల వసూలు మొదలైంది. వచ్చే నెలలో మరో సర్దుబాటు భారం మొదలు కానుంది. పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో డిసెంబర్ నెల విద్యుత్ బిల్లులతో కొత్త సర్దుబాటు భారం మొదలైంది. ఏపీ ఈఆర్సీ ఆమోదంతో రూ. 6072 కోట్ల వసూళ్లను విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రారంభించాయి. కొత్త సర్‌ఛార్జీలతో విద్యుత్ బిల్లులు గణనీయంగా పెరిగాయి. ప్రస్తుతం ఏపీలో మూడు రకాల సర్దుబాటు చార్జీలు వసూలు చేస్తున్నారు. వచ్చే నెల నుండి మరో సర్దుపోటు పడనుంది. మొత్తం 15,484 కోట్ల రూపాయల విద్యుత్ భారం రాష్ట్ర ప్రజలపై పడనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలల తిరగకముందే 15,484 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడనుంది. 2022 -23 సంవత్సరాల్లో వినియోగించుకున్న విద్యుత్ పై 6072 కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీల వసూలు మొదలైంది. నెల నుండి 2023 -24 సర్దుబాటు చార్జీ 9412 కోట్ల రూపాయల భారం పడనుంది. 2014-19 ట్రూ అప్ చార్జీలుగా గత నెల బిల్లులపై 40 పైసలు సర్దుబాటు చార్జీ వసూలు చేస్తున్నారు. తాజాగా మూడవ సర్దుబాటు చార్జీ బిల్లులో వేశారు, వచ్చేనెల 4వ సర్దుబాటు చార్జీ కలపటానికి రంగం సిద్ధం అయ్యింది. సర్దుబాటు ఛార్జీలతో ఈ నెల బిల్లులలో 10 శాతం నుండి 30 శాతం వరకు బిల్లులు పెరిగాయి. విద్యుత్ బిల్లుల్లో సర్దుబాటు ఛార్జీల భారంపై పోరాటాలకు సీపీఎం సిద్ధం అవుతోంది. అజిత్ సింగ్ నగర్‌లోని లింగం వెంకటలక్ష్మి కి మొత్తం రూ.958 బిల్లు రాగా, అందులో రూ.282 30%)2022-23 సర్దుబాటు చార్జీగా పేర్కొన్నారు. బిల్లులో వినియోగించిన విద్యుత్ ఛార్జీలు 30 శాతం ఉంటే సర్దుబాటు చార్జీలు, అదనపు చార్జీలు 70 శాతం ఉంటున్నాయి.



ఈ సర్దుబాటు చార్జీల పాపం పాలక పార్టీలన్నింటిదని, కేంద్రంలోని బీజేపీ, గతంలో పాలించిన వైసిపి, నేడు పాలిస్తున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు వీటికి బాధ్యత వహించాలని సీపీఎం డిమాండ్ చేసింది. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని, తగ్గిస్తామని మాట ఇచ్చిన కూటమి మాట తప్పి ప్రజలను వంచించిందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేయాల్సిన బాధ్యత కూటమిపై ఉండగా ,భారం మోపి చేతులు దులుపుకోవడం సరికాదని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ధరలు యూనిట్ 12 రూపాయల నుండి క్రమంగా రెండు రుపాయలకు తగ్గాయని చెబుతూనే, ఛార్జీలు మాత్రం తగ్గించకుండా పెంచడం అన్యాయమంటున్నారు. అదానీ వద్ద నుండి వందలాది కోట్ల రూపాయలు ముడుపులు తీసుకుని, ప్రజలపై భారాల మోపే ఒప్పందాలను బిజెపి, వైసిపి పార్టీలు చేశాయని, ఆ ఒప్పందాలను రద్దు చేయకుండా తెలుగుదేశం, జనసేన వారితో కుమ్మక్కు అవుతున్నాయని సీపీఎం నాయకుడు చిగురుపాటి బాబురావు ఆరోపించారు. విద్యుత్ ఛార్జీల భారంలో బీజేపీ, వైసీపీ, తెలుగుదేశం, జనసేనలు ఉన్నాయని బడా కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాలు వలనే విద్యుత్ చార్జీలు పెరుగుతున్నాయని ఆరోపించారు. పెరిగిన విద్యుత్ చార్జీలపై ప్రజలు గళం విప్పాలి. కేంద్ర, రాష్ట్ర పాలకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన వైసీపీ పాపాన్ని గమనించాలని, మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సర్దుబాటు చార్జీల భారాన్ని నిలిపివేయాలని, అదానీ, జగన్, కేంద్ర ప్రభుత్వ కుంభకోణంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి. మాట ఇచ్చినట్లు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి, స్మార్ట్ మీటర్లను ఆపాలని డిమాండ్ చేశారు.

## విమానాశ్రయాల మాదిరిగా రైల్వేస్టేషన్లు

**గుంటూరు :** రైల్వే ప్రయాణికులకు ఎయిర్‌పోర్ట్ స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు.. సౌత్ సెంట్రల్ రైల్వే చర్యలు చేపట్టింది. గుంటూరు రైల్వేస్టేషన్ సహా డివిజన్ పరిధిలోని పలు స్టేషన్లలో మెరుగైన సదుపాయాల కల్పనపై రైల్వే అధికారులు ఫోకస్ పెట్టారు. రూ.100 కోట్లతో నిర్మాణాలు చేపట్టనున్నారు. గుంటూరు రైల్వేస్టేషన్, డివిజన్ పరిధిలోని పలు స్టేషన్లలో ప్రయాణికులకు మెరుగైన సదుపాయాల కల్పనపై రైల్వే అధికారులు దృష్టి సారించారు. ఇందుకోసం తయారు చేసిన డీపీఆర్‌లకు ఆమోదం లభించింది. దీంతో రూ. 100 కోట్లతో ఫుట్ బ్రిడ్జ్‌లు నిర్మించనున్నారు. ఇప్పటివరకు రైల్వే స్టేషన్లలో మూడు, ఆరు మీటర్ల వెడల్పుతో ఫుట్ బ్రిడ్జ్‌లు నిర్మిస్తున్నారు. కానీ.. భవిష్యత్తులో పెరగనున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 12 మీటర్ల వెడల్పుతో వీటిని ఏర్పాటు చేయనున్నారు. విమానాశ్రయాల్లో అందించే సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం ఈ ఫుట్ బ్రిడ్జ్‌లను ఉపయోగించనున్నారు.

## కాకినాడ పోర్టులో స్టెల్లా షిప్ సీజ్..

-మొదటిపేజీ తరువాయి

పవన్ క్రేజ్ కి ఇదొక ఉదాహరణ:

కేవలం ఏపీ రాజకీయాల్లోనే కాదు.. జాతీయ స్థాయిలో సైతం పవన్ క్రేజ్ కి ఇదొక ఉదాహరణ అని అంటున్నారు పరిశీలకులు. ఇప్పుడు కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ ఎగుమతుల అంశం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో... ఏపీ రాజకీయాల్లో ఈ మార్కు స్టామినా పవన్ కు మాత్రమే సొంతమనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

**నెట్టింట్లో మార్మోగుతున్న 'పవన్' ప్రశ్నలు:**

కాకినాడ సముద్రంలో దాదాపు గంటపాటు బోటులో సాహసోపేత ప్రయాణం చేసి అక్రమంగా ఎగుమతికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొన్ని ప్రశ్నలు అధికారులకు ముచ్చెమటలు పట్టేలా సంధించారు. ప్రస్తుతం ఆ ప్రశ్నలే సోషల్ మీడియాలో.. ప్రధాన రాష్ట్ర, జాతీయ మీడియాలోనూ హాట్ టాపికయ్యాయి. ఆ ప్రశ్నలు ఏంటంటే...

- పోర్టులు ఉన్నది స్మగ్లింగ్ చేయడానికా ??
- సెంట్రల్ హోం మినిస్టర్ కి నోట్ , రిపోర్ట్ పంపుతున్న తాను.
- ఈ వ్యవహారంపై డిజిపి తక్షణమే చర్యలు తీసుకోవాలి!!
- ప్రైవేటు షిప్ అయితే వదిలేస్తారా??
- ఎన్నాళ్ల నుంచి ఈ షిప్ ఆపరేట్ చేస్తున్నారు??

మాట్లాడితే 10 వేల మంది జీవితాలు పోతాయంటారు!!

- ఎన్నిసార్లు అడిగినా, వద్దు రావద్దు అంటారు!!
- 6 నెలల నుంచి చూస్తూనే ఉన్నాను!!

స్మగ్లర్లు బియ్యంతో ఆగుతారా??

- ఆర్ డీ ఎక్స్ , డ్రగ్స్ , ఇలా ఏది కావాలంటే అది పోర్ట్ ద్వారా బహిరంగంగా స్మగ్లింగ్ చేయగలుగుతారు!!

మీకు అర్థమవుతుందా ??

ఇది ఎంత ప్రమాదకరమో??

- ఇదొక్క లోతైన అగాధపు నెట్ వర్క్...

రేషన్ బియ్యం మాటేమిటి??

- డ్రగ్స్, గంజాయి ఏది ఇక్కడ నుంచి ఎగుమతి అవుతుందో తెలుసా ??
- జాతీయ భద్రత మాటేమిటి??

కసబ్ లాంటి తీవ్రవాదులు వస్తే ఎవరు బాధ్యులు??

- మన ఎమ్మెల్యే లను కూడా అడుగుతున్నా!!
- పొలిటికల్ ప్రెజర్స్ అంటూ దేశ భద్రతకు తూట్లు పొడుస్తారా ??
- ఏదైనా జరగకూడనిది జరిగితే ఎవరు బాధ్యులు!?
- నేను వచ్చే టైం కి ఎస్పీ కనిపించరు ??

శెలవు పెడతారు! అదే చాలా కొత్తగా ఉంది!!

- పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడులకు పాల్పడితే ఎంత ప్రమాదకరమో తెలుసా?
- ముంబై లో ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో తెలుసా?

అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోర్ట్ అధికారులపై మండి పడ్డారు. ప్రజలకు మంచి చేయాలనే తపన కల్గిన నాయకుడు రాజకీయాలలోకొస్తే అది పవన్ కళ్యాణ్ అవుతారని.. భవిష్యత్తులో మంచి మార్పులు చూడబోతున్నామని మేధావులు విశ్లేషిస్తున్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా

-మొదటిపేజీ తరువాయి

సంఘం ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా తప్పులతడకగా విడుదలైంది. దీనిని పరిశీలించుకున్న రైతులు ఒక్క ఓటు ఉండాల్సి ఉండగా ఎన్ని సర్వే నంబర్లు ఉంటే అన్ని ఓట్లు ఉండడంతో అయోమయంలో పడ్డారు. వైఎస్‌ఆర్ జిల్లా బద్వేల్ నీటి సంఘం ఎన్నికల సంబంధించిన ఓటర్ల జాబితే ఇందుకు నిదర్శనం. ఎన్నో ఏళ్లుగా జరగని నీటి సంఘాల ఎన్నికలను ఈ సారి ప్రభుత్వం ఈ నెల 8వ తేదీన నిర్వహించాలని ప్రణాళికలను సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించింది. అయితే ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉండడం వల్ల ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. పాస్ పుస్తకం నుంచి ఆధార్ కార్డు ఉన్న కొందరు ఓటర్లు నమోదు కాలేదు. దీనిపై సంబంధిత అధికారులను అడిగితే సరైనా సమాధానం చెప్పడం లేదని రైతులు వాపోతున్నారు. బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా మీడియా ఇరిగేషన్ కింద 10 నీటి సంఘాలు, మైనర్ ఇరిగేషన్ కింద 50 నీటి సంఘాలు ఉన్నాయి. సుమారు 6 వేల మంది రైతులు ఓటర్లుగా ఉన్నారు. అయితే ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉండడంతో రైతులు తమ ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఓటర్ల జాబితాను సవరించి తప్పులు లేకుండా చూడాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

-మొదటిపేజీ తరువాయి

పదోతరగతి పూర్తిచేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం కల్పించడం ద్వారా డ్రాపౌట్స్ ను కొంతమేర తగ్గించే అవకాశం ఉందని చెప్పారు. ఇంటర్మీడియట్ లో వెనుకబడిన విద్యార్థులకు క్వశ్చన్ బ్యాంక్ అందించాలని సూచించారు. సంకల్ప్ ద్వారా చేపట్టిన ఇంటర్ విద్యార్థుల ఎసెస్ మెంట్ ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ఆయా కళాశాల లెక్చరర్లు, సిబ్బందిని కేర్ టేకర్స్ గా నియమించాలని నిర్ణయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బాగా దెబ్బతిన్న చోట్ల మరమ్మతులు చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో డిసెంబర్ 7వతేదీన నిర్వహించే మెగా పేరెంట్-టీచర్ సమావేశాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. మంత్రులు, శాసనసభ్యులు వారు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనే మెగా పిటిఎం సమావేశాలకు హాజరు కావాలని అన్నారు. ఎటువంటి పార్టీ జెండాలు, హంగు, ఆర్భాటాలకు తావీయ వద్దని స్పష్టంచేశారు. బాపట్ల ప్రభుత్వ హైస్కూలులో నిర్వహించే మెగా పిటిఎం నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు తాను కూడా హాజరుకానున్ననట్లు మంత్రి చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదల, మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన లక్ష్యంగా స్టార్ రేటింగ్ ఇవ్వాలని సమావేశంలో నిర్వహించారు. ఇందుకోసం 18 అంశాలను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. 10వతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత మెరుగుపర్చేందుకు 100రోజుల ప్రణాళికను అమలు చేయాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కెజి టు పిజి కరిక్యులమ్ ప్రక్షాళనపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించే పాఠ్యాంశాల కోసం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సలహాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల్లో లైఫ్ స్కిల్స్, సామాజిక బాధ్యత పెంపొందించేలా పాఠ్యాంశాలు రూపొందించాలని అన్నారు. ముఖ్యంగా చిన్నతనం నుంచే బాలలు, బాలికలు సమానమేనన్న భావన కలిగించేలా లింగ సమానత్వం, సివిక్ సెన్స్ పై అవగాహన పెంచాలని తెలిపారు. విద్యార్థులకు జపనీస్ మోడల్ లైఫ్ స్కిల్స్ ను అలవర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల విద్యకు గొడ్డలిపెట్టులా గత ప్రభుత్వం తెచ్చిన జిఓ 117ను రద్దుచేయాలని నిర్ణయించిన నేపథ్యంలో మెరుగైన విధానం అమలుకు గ్రామస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలని, ఈ సమావేశాలకు స్కూలు మేనేజ్ మెంట్ కమిటీలను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. స్కూలు మైదానాలను జాబ్ మేళాలకు మినహా ఎటువంటి కార్యకలాపాల నిర్వహణకు అనుమతి ఇవ్వరాదని మంత్రి స్పష్టంచేశారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా పాల్గొన్నారు.

## 3 సార్లు బయోమెట్రిక్ పక్కా

**విజయవాడ :** చివాలయ ఉద్యోగుల అటెండెన్స్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయ ఉద్యోగులంతా రోజుకు మూడు సార్లు బయోమెట్రిక్ వేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. సచివాలయ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. సచివాలయ ఉద్యోగులంతా రోజుకు మూడు సార్లు బయోమెట్రిక్ వేయాల్సిందేనని స్పష్టం చేసింది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ముఖ్యమంత్రిని వివాహానికి ఆహ్వానించిన డాక్టర్ మన్నే

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 3)
తన మనవరాలు వివాహానికి హాజరుకావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని డాక్టర్ మన్నే రవీంద్ర ఆహ్వానించారు. మంగళవారం విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలోఆయనకు వివాహ ఆహ్వాన పత్రికను (తరువాయి 4లో...)

# చదువుతోనే సమాజంలో పేదరికం అంతమవుతుంది

విద్యకే ఎన్డీయే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత
గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్ధులకు మెరుగైన సౌకర్యాలు
నెల్లూరు జిల్లా బోగోలు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో
మంత్రి డాక్టర్ డోలా ఆకస్మిక తనిఖీ
విద్యార్దులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 3)
చదువుతోనే సమాజంలో పేదరికం అంతమవుతుందని, తమ ప్రభుత్వం విద్యకే మొదటి ప్రాధన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నెల్లూరు జిల్లా బోగోలు అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో రాత్రి పూట మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, పరిసరాలు పరిశీలించిన మంత్రి పారిశుద్ధ్య నిర్వహణలేమి, లైట్లు వెలగకపోవటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి అనంతరం వారితో కలసి సహపంక్తి భోజనం చేశారు. గతంలో ఇదే పాఠశాలలో ఓ విద్యార్ధినిని పాము 4

# వీరయ్య కుటుంబానికి న్యాయం జరగాలంటే కన్వీనర్ పదవి ఇవ్వాల్సిందే

తన చివరి శ్వాస వరకు పార్టీ కోసం పని చేసిన వ్యక్తి
బీసీ వర్గానికి కన్వీనర్ పదవి ఇస్తే
మండలంలో పార్టీ మరింత పుంజుకునే అవకాశం
మండల కేంద్రంలో కన్వీనర్ ఉంటే మండల ప్రజలందరికీ
అందుబాటులో ఉన్నట్లే



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిసెంబర్ 3)
మండలంలోని పుల్లలచెరువు గ్రామంలోను యాదవ సామాజిక వర్గంలో అతని వంటి నాయకుడు లేదు. ముప్పై ఏళ్ల రాజకీయ జీవితం అతనిది. 30 ఏళ్ల రాజకీయంలో ఎన్నో ఓటములు,ఎన్నో అవమానాలు ఈటన్నిటిని ఎదుర్కొని ఎంతో పోగొట్టుకున్న దివంగత మండల నాయకులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంచర్ల వీరయ్య చివరకు విధి ఆడిన ఆటలో ఓటమి చెంది 2022లో మరణించాడు. నేనున్నాను అని చెప్పి 2014 గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున సర్పంచిగా త్రిముఖ పోటీలో పోటీచేసి ఓటమి పాలైయ్యాడు.2019 ఎన్నికల్లో వైసిపి అధికారం వచ్చాక ఏమి సంపదించుకోలేకపోయాడు. దురదృష్టవశాత్తూ 2022లో వీరయ్య మరణించాడు.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వీరయ్య కుటుంబంలో ఎవరికో (తరువాయి 4లో...)

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు

ఆత్మన్యూనతకు లోనుకాకుండా,
ఆత్మస్థైర్యంతో అనుకున్న లక్ష్యాలు సాధించాలి
దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 3)
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులను కాపాడడంతో పాటు వారి సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. గత 5 ఏళ్ళు వైసిపి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి తూట్లు పొడిచింది. దివ్యాంగుల ఫించన్ ను రూ. 3 వేల నుంచి రూ. 6 వేలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదే. దివ్యాంగుల పాఠశాలలు, వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. విశాఖలో దివ్యాంగుల స్పోర్ట్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. దివ్యాంగ విద్యార్దులకు బ్రెయిలీ పుస్తకాలను విద్యా సంవత్సరం మొదటిలోనే ఇస్తామన్నారు. దివ్యాంగులకు త్రీ వీలర్స్, పరికరాలు అందిస్తాం. దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.దివ్యాంగులమని నిరుత్సాహ పడవద్దు, వికలత్వమనేది శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదు. నాటి ఐన్‌స్టీన్, న్యూటన్, లూయిస్ బ్రెయిలీ, స్టీఫెన్ హాకింగ్ వరకూ.. ఇలా.. ఎవరి జీవితాన్ని తీసుకున్నా స్ఫూర్తి ఎగసిపడుతుంది. వారంతా పట్టుదలకు మారుపేరు. సభ్య సమాజం నుంచి ఎన్ని ఈసడింపులు ఎదురైనా ఆత్మవిశ్వాసమే ఊపిరిగా అనితర సాధ్యమైన మార్గంలో పయనిస్తూ నూతన శకానికి నాంది పలికారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగాలి. ఆత్మన్యూనతకు లోనుకాకుండా, ఆత్మస్థైర్యంతో అనుకున్న లక్ష్యాలు సాధించాలని మంత్రి డా. డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ఏసీబీకి చిక్కిన ముత్తుకూరు తహసీల్దార్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 3)
నెల్లూరు జిల్లా ముత్తుకూరు తహసిల్దార్ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఓ రైతు నుంచి రూ.20,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తన పొలం వివరాలు వన్ బీలో నమోదు చేయమని ఒక రైతు ముత్తుకూరు తహసిల్దార్ బాలకృష్ణను కలిశారు. ఇందుకు తహసీల్దార్ రూ.20,000 లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని రైతు అవినీతి నిరోధకశాఖను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ డిఎస్పి శిరీష ఆధ్వర్యంలో తహసీల్దార్ బాలకృష్ణను చాకచక్యంగా వల పన్ని పట్టుకున్నారు. రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన బాలకృష్ణను ఆయన యొక్క రికార్డ్సను పరిశీలించి, మేజిస్ట్రేట్ ముందు హాజరు పెడతామని తెలిపారు.



# చదువుతోనే సమాజంలో పేదరికం అంతమవుతుంది



కరిచిన ఘటన పట్ల మంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మంత్రి సిబ్బందికి ఆదేశించారు. పాఠశాల పక్కనే ఉన్న నీటికుంటను వెంటనే పూడ్చివేయాలన్నారు. విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలని సిబ్బందికి మంత్రి సూచించారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో పేదరికం అంతమవుతుందని, పేదల విద్యకు తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు.





# వీరయ్య కుటుంబానికి న్యాయం జరగాలంటే కన్వీనర్ పదవి ఇవ్వాల్సిందే

ఒకరికి విద్యుత్ సబ్ స్టేషన్ లో ఒక ఉద్యోగం ఇస్తామన్న హామీ నెరవేర్చలేక పోయారు. వీరయ్య బ్రతికి ఉన్నప్పుడు వైఎస్ఆర్సీపీ కోసం ఎంతో కష్టపడ్డ వ్యక్తి .అలాగే నష్టపోయిన నాయకుడు కంచర్ల వీరయ్య.కానీ ఇప్పుడు అదే పార్టీ కంచర్ల వీరయ్యను తన కుటుంబాన్ని మరిచారు.పార్టీలో తగినంత గుర్తింపు దక్కడంలేదు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తన భుజాలపై వేసుకుని మండలంలో పార్టీని బ్రతికించి ఒక ధైర్యమున్న నాయకుడు కంచర్ల వీరయ్య.అలాంటి రాజకీయ చరిత్ర ఉన్న వీరయ్య కుటుంబంలో మండల కన్వీనర్ పదవి ఇచ్చి కంచర్ల వీరయ్య కుటుంబానికి పార్టీలో తగినంత గౌరవం ఇవ్వాలని మండల ప్రజలు కోరుతూన్నారు.

# ముఖ్యమంత్రిని వివాహానికి ఆహ్వానించిన డాక్టర్ మన్నే

అందజేసి కుటుంబ సమేతంగా వివాహానికి హాజరై మీ యొక్క ఆశీస్సులు అందజేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి సైతం తప్పనిసరి వివాహానికి హాజరవుతారని ఈ సందర్భంగా డాక్టర్ తెలియజేశారు.

# భవిత మెట్లు ప్రగతికి మెట్లు
# భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 3)**

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమగ్ర శిక్ష, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి భవిత కేంద్రం వారు ఆటల పోటీలు నిర్వహించి దివ్యాంగ చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మానసిక, శారీరక దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం వీరి కోసం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కనిగిరి మండల విద్యాధికారి నారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంజీవ్ మాట్లాడుతూ భవిత కేంద్రంలో స్పీచ్, ఫిజియో థెరపి సేవలు అందించడంతో పాటు ఎస్కార్ట్, ట్రాన్స్‌పోర్టు అలవెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విభిన్న ప్రతిభవంతులకు 10వ తరగతిలో పాస్ మార్కులు 10గా ప్రకటించారని అని గుర్తుచేశారు.దివ్యాంగుల హక్కును, శ్రేయస్సును, ప్రోత్సహించడానికి వారి పరిస్థితిపై పలు సూచనలను సూచించారు.ఈ సమావేశంలో న్యాయ సేవాధికార సంస్థ దివ్యాంగులకు న్యాయ సహాయం కోసం అందిస్తున్న సేవలను వివరించారు.ఈకార్యక్రమంలో స్పెషల్ టీచర్ తిరుపతమ్మ, ఐ ఈ ఆర్ పి లు సైమన్, గోపాల్ కృష్ణయ్య, మెప్మా సి ఎం ఎం రఘు పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఎటీబిసి రిజనల్ సెక్రటరీ గూడూరి బంగారయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.









# వైకల్యాలను ఓటమిగా అంగీకరించవద్దు





**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 3)**

వైకల్యాలను ఓటమిగా అంగీకరించవద్దని, లోపాలను శాపాలుగా భావించవద్దని ఎంఈఓలు బి మాల్యాద్రి, టి శ్రీనివాసులు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన చిన్నారులతో కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓలు మాల్యాద్రి, శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు బివి రామకృష్ణ, ప్రత్యేక ఉపాధ్యాయులు నూర్జహాన్, క్రాంతి కుమార్ తదితర వక్తలు మాట్లాడుతూ సమగ్ర, సుస్థిర భవిత కోసం దివ్యాంగులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, వారిలో దాగివున్న ప్రతిభను గుర్తించి, వ్యక్తిగత శిక్షణ ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని అన్నారు. దివ్యాంగులలో సామాజిక చైతన్యం కల్పించి వారిని సమాజంలో భాగస్వామ్యం చేసేందుకు, సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహించాలన్నారు. దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదంగా జీవించేందుకు, సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకే ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం చిన్నారులకు బహుమతులను అందించి సంబరాలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు నూర్జహాన్, క్రాంతి కుమార్, ఐఈఆర్టీలు అరుణ్ కుమార్, ఈశ్వరి, ఉపాధ్యాయులు వరికుంట్ల వెంకటేశ్వర్లు, మస్తాన్ వలి, దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

## దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అధ్యర్యంలో 100 మంది వికలాంగులకు దుప్పట్లు, గొడుగులు పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 3)**

65 వ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కనిగిరి నియోజకవర్గం లోని వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ ఇన్చార్జి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 100 మంది వికలాంగులకు దుప్పట్లు ,గొడుగులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేడు వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రతి సంవత్సరం బ్రెయిలీ దినోత్సవం, వికలాంగుల దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు జరుపుతారని అన్నారు.వారికి వికలాంగుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గపూర్ మాట్లాడుతూ వికలాంగులకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు చట్టాలను సక్రమంగా అమలు చేయాలని వారి అభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు అనంతరం మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసిపి ఇన్చార్జి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేయటం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రావు, వార్డ్ కౌన్సిలర్లు శ్రీరాం సతీష్,దేవరాజ్, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతగుంట్ల కిషోర్ , సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, అందుల సంఘం అధ్యక్షుడు పాలడుగు నాగేశ్వరరావు, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోన దానయ్య, వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి వేముల మైనర్ బాబు, వికలాంగులకు వేదిక మహిళా అధ్యక్షురాలు శ్రీ రామలక్ష్మి, వెంకటేశ్వర్ రెడ్డిగంట సుజాత, శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మహిళా నాయకురాలు నాగమణి, భారతి, వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు.







# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిసెంబర్ 3)**

మండలం మొగుళ్లూరు పంచాయతీకి చెందిన గూడూరు ప్రతాప్ కుమారుడు గూడూరు ఆశ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుకనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ .ఈ కార్యక్రమంలో గూడూరు అనిల్ బాబు,ఆవుల నారాయణ, దశరథి రామిరెడ్డి, శివరామిరెడ్డి, కసిరెడ్డి శ్రీను, సురేంద్ర, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, తాతపూడి నాని, గంజి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ పూనూరి స్వప్న, ఫాస్టర్ బంగారయ్య, పల్నాటి భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, ఈర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పొట్లాలుపంపిణీ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 3)

నెల్లూరు రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఫెంగల్ తుఫాన్ కారణంగా గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కూలి పనులకు వెళ్లక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇందిరమ్మ కాలనీ, గాంధీ గిరిజన కాలనీ, పేదలకు అలాగే నెల్లూరు ఆర్ టి సి బస్టాండ్ లో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులకు రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మలిరెడ్డి కోటారెడ్డి, దాసరి రాజేంద్రప్రసాద్,లతో కలిసి నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆహార పొట్లాలు మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు బాధితులకు అండగా రెడ్ క్రాస్ తన సేవలను అందిస్తుందన్నారు. అందులో భాగంగా ఫెంగల్ తుఫాన్ కారణంగా ఇబ్బంది పడుతున్న, ఇందిరమ్మ కాలనీ, గాంధీ గిరిజన కాలనీలలో, నివాసం ఉంటున్న పేదలకు అలాగే ఆర్ టి సి బస్టాండ్ లో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులకు ఆహార పొట్లాలు మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేసామని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో పేదలను ఆదుకునేందుకు రెడ్ క్రాస్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఇంకా తుఫాను బాధితులు ఎవరైనా ఉండి తమను సంప్రదిస్తే వారికి కూడా ఆహారం మంచినీరు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత పాఠశాలలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 3)

పొదిలి భవిత ప్రత్యేక అవసరాలు గల పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భవిత పాఠశాలలో చదువుతున్న చిన్నారుల దివ్యంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భవిత ప్రత్యేక అవసరాలు గల పాఠశాలకు ఏవైనా సమస్యలుంటే మేమున్నామంటున్న మానవతా సేవా స్వచ్ఛంద సంస్థ సభ్యులుతెలిపారు.విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీలో గెలుపొందిన దివ్యాంగులకు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, సిడిపిఓ సుధా మారుతి, మానవత సేవ స్వచ్ఛంద సంస్థ సభ్యులు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, సిడిపిఓ సుధా మారుతి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొని విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సందర్భంగా పలు అంశాలను దివ్యాంగుల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## దళితుడైన ప్రొఫెసర్ చంగయ్య పై బజరంగ్ దళ్ గుండాల దాడిని ఖండించండి

### ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఆర్ మోహన్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 3)

తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ చంగయ్య పై బజరంగ్ దళ్ గుండాలు దాడి చేయడాన్ని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఆర్ మోహన్ తీవ్రంగా ఖండించారు. ప్రొఫెసర్ చంగయ్య పై దాడి చేసిన బజరంగ్ దళ్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అగ్రకుల ఫ్యాక్షనిజం కొనసాగుతున్న రాయలసీమ ప్రాంతంలో హిందూ ఫాసిస్ట్ శక్తులు విస్తరించి దళితులపై దాడులకు తెగబడుతున్నారని, అందులో భాగంగానే ఎస్వీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ చంగయ్య పై దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాదు ఆంధ్రప్రదేశ్లో విస్తరిస్తున్న మనువాద ఫాసిస్టు విస్తరణకు ఇది హెచ్చరిక అని అన్నారు. అందువలన దళిత ప్రజాస్వామ్య ప్రజాసంఘాల కమ్యూనిస్టు విప్లవ శక్తులు ఐక్యంగా మనువాద హిందూ మతోన్మాద గుండాల దాడులను ప్రతికటించాలని పిలుపునిచ్చారు.

# దివ్యాంగుల సంక్షేమానికి, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా













(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 3)

దివ్యాంగుల సంక్షేమానికి, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. అంతర్జాతీ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా , ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాతతో కలసి పాల్గొని జ్యోతి ప్రజల్వన గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, అంతర్జాతీ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ఈ నెల 2న సుమారు 300 మంది దివ్యాంగుల విద్యార్దులకు వివిధ క్రీడా అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయని, అవసరమైన వారికి పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు. విభిన్న ప్రతిభావంతులకు నిర్దేశించిన వికలాంగుల హక్కుల చట్టం జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం తో పాటు ప్రత్యేక గ్రీవెన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల కొరకు ప్రత్యేక నియామక ప్రక్రియను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. దివ్యాంగు విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన రంగాల్లో శిక్షణ ఇవ్వడం తో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే జీవితంలో స్థిర పడేలా ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో అమలు జరుగుచున్న బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా దివ్యాంగ విద్యార్థుల విద్యకు



అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతులకు ఆర్థిక తోడ్పాటు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక పధకాలను అమలు చేస్తున్నదన్నారు. విభిన్న ప్రతిభావంతులతో నాకు దాదాపు 25 సంవత్సరాల అనుబంధం వుందని, పేద కుటుంబాల తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో గతంలో విభిన్న ప్రతిభావంతుల కొరకు ప్రత్యేకంగా హాస్టల్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంగవైకల్యం అనేది మీ శరీరానికే గాని, మీ మనస్సుకు, ప్రతిభకు కాదని, నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్దేసించుకొని ఆ లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నారాయణ, మెప్మా పిడి రవి కుమార్, చీమకుర్తి ఎస్.ఆర్.కె చెవిటి, మూగ పిల్లల పాటశాల కరస్పాండెంట్ అంజి రెడ్డి, ప్రతిభావంతుల వివిధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు వెంకటేశ్వర రెడ్డి, నటరాజ్, రాధాకృష్ణ యాదవ్, శ్రీనివాసులు రెడ్డి, శివకృష్ణ రెడ్డి, వర



ప్రసాద్, ఏడుకొండలు, చక్రపాణి, మహబూబ్ వలి, సులోచన తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చీమకుర్తి ఎస్ఆర్కె చెవిటి, మూగ పిల్లల పాటశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమం, చెంచు రాజు ప్రదర్శించిన మిమిక్రీ, ఖాసిమ్ బీ విజ్ఞానంతో వికసించు అని పాడిన పాట ఎంతగానో ఆకట్టుకున్నాయి.తొలుత జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్స్, టచ్ ఫోన్లు, కుట్టుమిషన్స్ ను, మూడు చక్రాల సైకిల్స్‌ను జిల్లా కలెక్టర్ అందజేసారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు, వివిధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, డిశంబర్ 3)

మండలలోని కెల్లంపల్లి, గోసుకొండ అగ్రహారం గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఏడిఏ బాలాజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ



ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని, ప్రస్తుతం అధిక వర్షాల దృష్ట్యా కంది పంటలల్లో పైరు ప్రస్తుతం పెరుగుదల దశ నుండి కాయ ఏర్పడే ఉందని, పొలాల్లో నీళ్లు ఉన్నట్లు అయితే నీరు తీసివేసి పొటాషియం నైట్రైట్ 10 గ్రాములు, కార్బెండిజం, మ్యాంకొజబ్ 2.5గ్రా ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు. మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రబీ 2024-25 జాయింట్ అజ్మోయిషీ పద్ధతిలో విఆర్‌వో, గ్రామ సర్వేయర్, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ల ద్వారా రైతు సాగు చేసే పంటలను ఈ-పంట నమోదు చేసుకొవాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద ప్రభుత్వం గుర్తించిన పంటలకు ప్రీమియం చెల్లించి పంట ఇన్సూరెన్స్ తప్పనిసరి కట్టుకోవాలని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారిని ధనలక్ష్మి మాట్లాడుతూ, ఉద్యానవన పంటలైనటువంటి మిరప సాగు చేసే రైతులుకూడా ఈ పంట నమోదుతో పాటు పంట భీమా పథకం తగు ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకోవాలని చివరి గడువు ఈ నెల 15 వరకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు వి వెంకట్రామ్‌రెడ్డి (శర్మ), పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతివవంతుల దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 3)



స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల అధ్యక్షత వహించి ప్రతి ఒక్కరు విభిన్న ప్రతిభావంతులలోని ప్రతిభను గుర్తించి వారి ఉన్నతికి చేరుకునేలా కృషి చేయాలని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి బి రామదాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని విభిన్న ప్రతిభావంతుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి కే శర్వాణి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల శక్తిని గుర్తించి తల్లిదండ్రులు సరైన శ్రద్ధ వహించడం వలన వారి ఉన్నతికి చేరుకునేలా చేయగలరని అభిలాషించారు.ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నదని వివిధ రకాలైన ప్రోత్సాహకాలను అందిస్తుందని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేయుచున్న విభిన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు వి ఆంజనేయులు, సిహెచ్ రజనీకుమార్, రామాంజనేయరెడ్డి, శివశంకర్‌రెడ్డి, తదితరులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎవరికీ తీసిపోరని వారు ఉన్నత శిఖరాలను చేరుకోవడం వెనక వారి యొక్క శ్రద్ధ ఉన్నతికి తోడ్పాటును అందించినటువంటి తల్లిదండ్రుల కృషి తదితర విషయాలని అలాగే వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది. పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకట్రామిరెడ్డి, భవిత కేంద్రం ఐఈఆర్టీ డి శ్రీనివాసులు, లక్ష్మీదేవి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలను ఉపయోగించుకోవాలని ప్రతి రోజు తమ పిల్లల్ని పాఠశాలకు తీసుకొని రావాలని సూచించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మానించారు. వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా విపిఆర్ ఫౌండేషన్






**ఒకే రోజు 107 మంది దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల అందజేత**

**బుచ్చిరెడ్డిపాలెంలో లాంఛనంగా ప్రారంభమైన ట్రై సైకిళ్ల పంపిణీ**

**ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం**

**విపిఆర్ ఫౌండేషన్ సేవలు ఇలాగే కొనసాగాలి**

**జిల్లా ఎస్పీ కృష్ణకాంత్**

**దివ్యాంగులకు అండగా నిలుస్తాం**

**ఎంపీ వేమిరెడ్డి**

**ప్రజలకు సేవ చేసేందుకు ఫౌండేషన్ స్థాపించాం**

**ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 3)

ప్రజా సేవే తమ ప్రథమ కర్తవ్యమని వేమిరెడ్డి దంపతులు మరోసారి చాటుకున్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 107 మంది దివ్యాంగులకు వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందించి తమ గొప్ప మనసు చాటుకున్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పాల్గొని వేమిరెడ్డి దంపతులు చేస్తున్న ప్రజాసేవలను కొనియాడారు. ముందుగా మంగళవారం ఉదయం బుచ్చిరెడ్డిపాలెం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులకు టిడిపి, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సమీపంలో ఉన్న భవిత కేంద్రాన్ని పరిశీలించి స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. మరుగుదొడ్లు లేవన్న విషయాన్ని తెలుసుకున్న వారు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిత కేంద్రం సమీపంలో మరుగుదొడ్లు కట్టిస్తామని స్పష్టం చేశారు. అనంతరం సభా ప్రాంగణానికి చేరుకున్న ఎస్పీ కృష్ణకాంత్‌కి ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ట్రై సైకిళ్ల వితరణ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఫౌండేషన్ తరఫున అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు. దివ్యాంగులకు ట్రై సైకిళు అందించడం గొప్ప విషయమని స్పష్టం చేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారు ఇలాంటి సేవలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. జిల్లాలో గంజాయి రూపుమాపేందుకు పోలీసు శాఖ తరఫున పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. యువతను తప్పకుండా దీని బారి నుంచి కాపాడేలా కృషి చేస్తున్నామని వివరించారు. అలాగే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ప్రకటించడం సంతోషకరమని, యువతకు ఉద్యోగాలు వచ్చేలా వేమిరెడ్డి దంపతులు కృషి చేయడం అభినందనీయమన్నారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు మాట్లాడుతూ... వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించడం సంతోషంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి లబ్ధిదారులను ఎంపిక చేశామని వివరించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్పీ కృష్ణకాంత్ లాంటి అధికారి జిల్లాలో ఉండటం అదృష్టమన్నారు. ఎస్పీ మాట్లాడటం తక్కువ అని, పని ఎక్కువగా చేస్తారని ప్రశంసించారు. ఎలాంటి వివాదాలకి వెళ్లే వ్యక్తి కాదని నెల్లూరు జిల్లాకి ఇలాంటి ఎస్పి రావడం చాలా అదృష్టమని వివరించారు. వి.పి.ఆర్ ఫౌండేషన్ తరఫున 2017లో వాటర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రారంభించామని, భవిష్యత్తులోనూ కొనసాగిస్తామన్నారు. ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతాల్లో శుద్ధనీటిని అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉదయగిరి ప్రాంతంలో ఈ రోజు ట్రై సైకిళ్లు అందించాల్సి ఉన్నా.. వర్షాల నేపథ్యంలో రద్దు చేయాల్సి వచ్చిందని వివరించారు.ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 107 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజలకు సేవ చేసేందుకే విపిఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజాసేవ చేయడం కోసమే తాము ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చామని, తప్పకుండా పేద ప్రజలకు అండగా ఉంటామన్నారు. విపిఆర్ ఫౌండేషన్ అనేది రాజకీయాలకు అతీతమైన సేవా సంస్థ అని, ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తున్నప్పుడు పలువురు దివ్యాంగులు ట్రై సైకిళ్ళు కావాలని కోరారన్నారు. వారి అభ్యర్ధన మేరకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఆగస్టు 15న 40 మందికి బ్యాటరీతో నడిచే ఎలక్ట్రానిక్ ట్రై సైకిళ్ళు అందచేసినట్లు వివరించారు. కోవూరు నియోజకవర్గంలో గత ఇరవై ఏళ్లుగా పూడికలు తీయని సాగునీటి కాలువలలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగునీటి కాలువలలో పూడిక తీసే పనులు చేపట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాబోయే జనవరిలో యువత కోసం భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ప్రభుత్వ పథకాలలో సైతం ఎటువంటి వివక్షకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. దివ్యాంగుల పెన్షన్ 3 వేల నుంచి 6 వేలకు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపిస్తున్న సమర్థత చంద్రబాబు నాయుడుకే ఉందని ముఖ్యమంత్రిని కొనియాడారు. ఈ సందర్భంగా గంజాయి వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. అనంతరం బుచ్చిరెడ్డిపాలెం మండల అర్హులకు విపిఆర్ ఫౌండేషన్ తరఫున ఉచితంగా ట్రై సైకిళ్ళు అందించారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి టిడిపి అధ్యక్షులు ఎంవి శేషయ్య, అడపాల అనీష్ రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, కొడవలూరు టిడిపి అధ్యక్షులు అమరేంద్ర రెడ్డి, ఇందుకూరుపేట టిడిపి టిడిపి అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, ముంగమూరు శ్రీహరిరెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# కంది, అలసంద, మిరప పంటల పరిశీలన

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 3)

పొలం పిలుస్తుంది కార్యక్రమం లో కంది, అలసంద, మిరప పంటలను పరిశీలించిన ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు పరిశీలించారు. మంగళవారం మండలంలోని గజ్జలకొండ, బోడపాడు గ్రామాల యందు పొలంపిలుస్తుంది కార్యక్రమం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కంది, అలసంద, పంటల యందు మారుకా మచ్చలపురుగును గమనించి ఉదృతిని బట్టి నివారణకు ఒక ఎకరానికి క్లోరో పైరిపాస్ 50ఈసీ300 ఎంఎల్ లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ ఏ100 గ్రామ్స్ లేదా ఫ్లూబెండామైడ్ఏ50 ఎంఎల్‌లేదా ఇండోగ్జాకార్బ్ 150 ఎంఎల్‌ను వేప నూనెఏ300 ఎంఎల్‌తో కలిపి పిచికారీ చేసుకోవడం ద్వారా వాటి ఉధృతి తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుతం మిరప పంటలో కొమ్మ ఎండతెగులు గమనించడం జరిగింది. దాని నివారణకు హేక్సకో నజోలు 400 మీ. లీ ఎకరానికి లేదా కాప్టన్ 300 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని రైతులకు వివరించడం జరిగింది. తదుపరి గజ్జలకొండ, బోడపాడు గ్రామాల యందు గ్రామ సభలు నిర్వహించి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ప్రస్తుతం రబీ సీజన్ యందు సాగు చేసిన మిముము, శనగ, జొన్న, మొక్కజొన్న, వరి, మిరప పంటలకు రైతులు బీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జలకొండ, బోడపాడు రైతుసేవా కేంద్రం సిబ్బంది నవీన్ కుమార్, పావనేశ్వరి, రైతులు పాల్గొన్నారు.



# పల్నాడు ఉత్సవాలలో రసవత్తరమైన పోరు కోడిపోరు

**బ్రహ్మనాయుడు కోడి చిట్టిమల్లును చేతబూనిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

(షణ్ముఖ వెలుగు, మాచర్ల, డిశంబర్ 3)



నాయకురాలు నాగమ్మ శివంగిడేగను చేతబూనిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోడిపోరులో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రభుత్వం చీఫ్ విప్ జివి ఆంజనేయులు, పలువురు ఎమ్మెల్యేలు పల్నాడు వీరరాధనోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన కోడిపోరు రసవత్తరంగా ముగిసింది. కోడి పందాలు రాష్ట్రాల్లోని పలువురు ఎమ్మెల్యేలు పాల్గొని కోడి పోరును ప్రజలు తిలకించారు. ముందుగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు బ్రహ్మనాయుడు వర్గం కలిగి నిలబడగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, గుడివాడ ఎమ్మెల్యే వేనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నాగమ్మ వర్గం వైపు పాల్గొని ఇరువురు పోటాపోటీగా కోడిపందాలు వేయటంతో కోడిపోరు రసవత్తరంగా సాగింది. ఏకంగా రాష్ట్రంలోని పలువురు ఎమ్మెల్యేలు పాల్గొని కోడిపందాలు వేయటంతో ప్రజలు, ఉత్సవాలకు వచ్చిన భక్తులు సైతం భారీగా పాల్గొని తిలకించారు.పౌరుషానికి ప్రతీక కారంపూడి వీరాచార ఉత్సవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి అన్నారు. అలనాటి పల్నాటి చరిత్ర లో చేపట్టిన కోడిపోరు ఘట్టాన్ని ఉత్సవాలలో నాలుగవ రోజు వీర్ల దేవాలయ ప్రాంగణంలో కోడిపందేలను నిర్వహించారు. మాచర్ల రాజ్యాం తరపున పల్నాటి బ్రహ్మనాయుడి చిట్టిమల్లును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతబూనారు.గురజాల రాజ్యాం తరపున నాయకురాలు నాగమ్మ పందెపు కోడి శివంగి డేగను గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్లరాము చేతబట్టుకొని సాంప్రదాయ ప్రకారం కోడిపందెలను నిర్వహించారు. పందెంలో బ్రహ్మనాయుడు కోడి (చిట్టిమల్లు) రెండు సార్లు విజయం సాధిస్తుంది మూడవ సారి ఎవరు గెలిస్తే వారు రాజ్యాం వదిలి వెళ్లాలని అలనాడు బ్రహ్మనాయుడు ని నాయకురాలు నాగమ్మ రెచ్చగొడుతుంది దింతో మూడవ సారి కోడిపందెలకు పల్నాటి బ్రహ్మనాయుడు సిద్ధం అవుతాడు.ఈ మేరకు నాయకురాలు నాగమ్మ కుట్రలు కుతంత్రాలతో, నాగమ్మ కోడి అయిన శివంగి డేగ విజయాన్ని సాధిస్తుంది.దీంతో బ్రహ్మనాయుడు రాజ్యాన్ని వదిలి అరణ్యవాసానికి వెళ్లినట్లు చరిత్ర చెపుతుంది.ఈ కోడిపందెలు ఎంతో రసవ్రత్తంగా కొనసాగాయి. కోడిపోరు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జి. వి ఆంజనేయులు, పెదకూరపాడు శాసనసభ్యులు బాష్యం. ప్రవీణ్, పెడన ఎమ్మెల్యే కాగిత. కృష్ణప్రసాద్, పామూరు ఎమ్మెల్యే వర్ల. కుమార్ రాజా, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నాసిర్ అహ్మద్, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన. మల్లికార్జునరావు ముఖ్యఅతిధులుగా పాల్గొని కోడిపందెలను విక్షించి పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వినుకొండ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ జి. వి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాటి చరిత్ర చిహ్నాలను కాపాడుకొని పల్నాటి చరిత్రను దేశం నలుమూలలకు విస్తరింపచేసే విధంగా కృషి చేయవలసిన బాధ్యత పల్నాడు ప్రాంత ప్రజలపై ఉందని అయన అన్నారు.సుమరు 900 సంవత్సరాలుగా పల్నాటి వీరాచార ఉత్సవాలు నిరాటకంగా కొనసాగుతున్నాయని వీరాచారవంతులు వారి ఆచారాన్ని పోగొట్టుకోకుండా సాంప్రదయబద్ధంగా ఉత్సవాలు కొనసాగిస్తున్నారని అయన అన్నారు.

# ఉలవపాడులో కుక్కల స్వైర్య విహారం

## పట్టించుకోని పంచాయతీ అధికారులు భయాందోళనలో ప్రజానీకం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 3)
మండల కేంద్రమైన ఉలవపాడు మేజర్ గ్రామపంచాయతీ నడి బొడ్డున పలు వీధులలో శునకాలు స్వైర్య విహారం చేస్తున్నప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అయితే ఈ నేపథ్యంలో భాగంగా మెయిన్ రోడ్ సెంటర్లో పలు వీధుల్లో రాత్రి పగలు తేడా లేకుండా వాహనదారులను పాదాచారులను కుక్కలు వెంబడించి తరుము తుండడంతో ఏ క్షణంలో ఎటువైపు నుంచి కుక్క కాటుకు గురి అవుతామో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనేరు పరిసర ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా సునకాలు నడి రోడ్లమీద మీద స్వైరా విహారం చేస్తున్నప్పటికీ వీటిని నియంత్రించే విషయంలో గ్రామపంచాయతీ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం కొసమెరుపు ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పంచాయతీ పరిధిలోని సునకాలను నియంత్రించేందుకు తక్షణమే చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 3)
జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు.మంగళవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల త్రైమాసిక పరీక్షల ఫలితాలపై ప్రిన్సిపాళ్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన త్రైమాసిక పరీక్షల ఫలితాలలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణతశాతం బాగా తగ్గిందని, రానున్న అన్ని పరీక్షల్లో కూడా ఈ శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా విద్యార్థులు అందరూ ప్రతిరోజూ కళాశాలకు వచ్చేలా, కళాశాలలకు రాని విద్యార్థుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఆ విద్యార్థులందరూ కూడా కళాశాలలకు వచ్చేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల్లో అమలు చేస్తున్న సంకల్ప్ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, స్టడీ అవర్స్ ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. కళాశాలలో నమోదైన విద్యార్థులు అందరూ కూడా పరీక్షలకు హాజరయ్యేలా చూడాలన్నారు. కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను కూడా పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ఐఓ శ్రీనివాసులు, డివిఈఓ మధుబాబు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 3)
ఉప రవాణా కమిషనర్ ఒంగోలు వారి ఉత్తర్వులు మేరకు మంగళవారం ఒంగోలు నగరం హైవే పై హెల్మెట్ లేకుండా,సరైన పత్రం లేకుండా నడుపుతున్న మోటారు సైకిళ్లు నడుపుతున్న వారికి అవగాహన రహదారి భద్రత మీద అవగాహన కార్యక్రమం, రహదారి భద్రత నియమాలను ఉల్లంఘించిన వారిపై 50 కేసులు నమోదు చేసి 20 మోటార్ సైకిల్ లను సీజ్ చేశారు. వారికి 1,80,000 కాంపౌండ్ ఫీజు విధించారు. ఈ తనిఖీలలో సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు కె జయప్రకాష్, ధర్మేంద్ర, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల స్థిరమైన భవిష్యత్తు కోసం పనిచేయాలి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 3)
దివ్యాంగుల నాయకత్వాన్ని పెంచడం, వారి స్థిరమైన భవిష్యత్తు కోసం పని చేయడం అనే లక్ష్యంతో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు.మంగళవారం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తోలుత ముఖ్య అతిధిగా హాజరైన జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ దివ్యాంగులు అందరితో సమానంగా, గౌరవంగా జీవించేందుకు, సమాన అవకాశాలు పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం విభిన్నమైన థీమ్ లతో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం దివ్యాంగుల నాయకత్వాన్ని పెంచడం, వారి స్థిరమైన భవిష్యత్తు కోసం పని చేయడం అనే థీమ్ తో నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగులు తమ జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోవడంలో పాల్గొనడం కూడా దీని ఉద్దేశమన్నారు.సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులందరికీ మనోధైర్యం, స్ఫూర్తి కలిగించేందుకు చేస్తున్న చిన్న ప్రయత్నమే ఇటువంటి దినోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు నెలకు 6000 పింఛను ఇస్తున్నారని దీనివల్ల జిల్లాలో 34,785 మంది లబ్ధి పొందుతున్నారన్నారు. అలాగే ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, బ్యాటరీ సైకిల్స్ తోపాటు టచ్ ఫోన్లు, వినికిడి యంత్రాలు, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచిత ల్యాప్టాప్స్ అందజేస్తున్నామన్నారు. వారికి ప్రభుత్వపరంగా ఎంత చేసినా ఇంకా ఏదో చేయాలనే తపన



తనలో ఉంటుందని, అందరితో సమానంగా ఎదగడానికి వారిశ్రేయస్సు కొరకు అన్నివేళలా తోడు ఉంటానని హామీ ఇచ్చారు. దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిర్దిష్టమైన ప్రతిపాదనలతో రావాలని సంబంధిత అధికారికి సూచించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి మాట్లాడుతూ ఆర్టికల్ 21 ద్వారా సంక్రమించిన జీవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నట్లుగానే దివ్యాంగులు కూడా అందరితో సమానంగా జీవించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలన్నారు. దివ్యాంగులకు ప్రతి నెలా వైద్య ఖర్చు ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వమే ఉచితంగా మెడికల్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఇంచార్జి సహాయ సంచాలకులు వినీల్ కుమార్, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఖేలో ఇండియా పథకం

## నిర్వహణ పై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 3)
దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖేలో ఇండియా (క్రీడల) పథకం క్రింద క్రీడల మౌలిక సదుపాయాలు, సెంటర్లు, స్టేడియాలు వివరాలు, కేటాయించిన - వాడిన నిధులు, నిర్మాణాలకు, పెంపుకు కేంద్ర ప్రతిపాదనలు గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడల శాఖ మంత్రి, డాక్టర్ మన్సుక్ మాండవీయ సమాధానమిస్తూ క్రీడల అభివృద్ధి, సమూహిక భాగస్వామ్యం ,ప్రతిభను ప్రోత్సహించడం ఖేలో ఇండియా (క్రీడల) పథకం ముఖ్య లక్ష్యాలని మరియు క్రీడా మైదానాల, కమ్యూనిటీ కోచింగ్ అభివృద్ధి, రాష్ట్ర స్థాయి కేంద్రాలు ఏర్పాటు, మహిళల క్రీడల ఏర్పాటు, క్రీడా పోటీలు నిర్వహణ, వికలాంగుల క్రీడల ప్రోత్సహించుట మరియు మౌలిక సదుపాయాలు ఈ పథకం క్రింద ఏర్పాటు చేయబడునని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖేలో ఇండియా (క్రీడల) పథకం క్రింద రూ.112.44 కోట్లు మంజూరు కాగా, రూ.52.47 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి సమాచారమంతయు (వెబ్ సైట్ లింక్స్) ఇంటర్నెట్ లో వుంచబడినదని తెలిపారు.క్రీడల అంశం రాష్ట్రాలకు సంబందించినది కనుక క్రీడల అభివృద్ధి, సెంటర్లు, కాంప్లెక్సులు, స్టేడియాల నిర్మాణం, వాటి నిర్వహణ గురించి రాష్ట్రాలే చూసుకుంటాయని, కేంద్రం సహకారం అందిస్తుందని తెలిపారు. కోరిన పనుల సంపూర్ణత, సాంకేతిక సాధ్యత మరియు నిధుల లభ్యతపై ఆధారపడి రాష్ట్రాల ప్రతిపాదనలను కేంద్రం ఆమోదిస్తుందని తెలిపారు.

# తంగిరాల పల్లి, ఖమ్మంపాడులో పొలం పిలుస్తుంది




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 3)
మండల వ్యవసాయ అధికారిని ఆధ్వర్యంలో తంగిరాల పల్లి, ఖమ్మంపాడు రైతు సేవ కేంద్రం, రైతుల పొలాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారితో పాటుగా గ్రామ వ్యవసాయ సహాయకులు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వలన రైతులకి తుఫాన్లు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం మరియు వాతావరణ అంశాల ఆధారముగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం మరియు ఎంపిక చేసిన పంటలను సాగుచేస్తూ నిర్ణీత సమయములో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కవులు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకాలలో చేరడానికి అర్హులే అని ఈ బీమా ఆఖరి ఆఖరి రోజు డిసెంబర్ 15 నా ముగుస్తుంది. అలాగే ఆముదము, శనగ పంట పొలాలకి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఆముదం పంట గురించి మాట్లాడుతూ ఆముదం పంటలలో మేలైన రకాలు పురుగులు తెగులు నివారణ చర్యలు తెలిపారు. అదేవిధంగా కంభంపాడు గ్రామంలోని శనగ పొలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి రైతులతో మాట్లాడుతూ శనగ పంటలలో తెల్ల దోమ పూత మరియు కాయ ఏర్పడే సమయంలో ఉధృత ఎక్కువగా ఉండి దిగుబడిని తగ్గిస్తుంది ఈ పెరుగు నివారణకు డైమీదోఏట్ 2ఎంఎల్లేట్ నైట్ కి పిచికారి చేయాలి. అలాగే ఆముదంలో పొగాకు లద్దె పురుగు , దాసరి పురుగు, పచ్చ దోమ, కొమ్మ, కాయ తొలుచు పురుగుకు ఏ ఏ యాజమాన్య చర్యలు చేయాలో చెప్పారు. పొగాకు లద్దె పురుగు ఆకుల క్రింద గుంపు గుంపులుగా చేరి ఆకులను తిని వేస్తాయి. దీని నివారణకు ఎకరాకు 4 నుంచి 5 లింగాకర్ష బుట్టలు కానీ మోనోకోటోపస్ 2ఎంఎల్, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పచ్చ దోమ : ఆకుల అడుగు బాగాన చేరి రసం పీల్చడం వలన ఆకులు ఎండు బారిపోతుంది. ఈ పురుగు నివారణకు ప్రొపినోపస్ 2 ఎంఎల్లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలి. తెల్ల దోమ నివారణకు వేప నూనె 5 ఎంఎల్లీటర్ నీటికి లేదా ఎసిఫేట్ 1.5ఎంఎల్లీట నీటికి కలిపి పిచికారి చేయాలి. కొమ్మ, కాయ తొలుచు పురుగు ఎక్కువగా పుష్పించే దశలో పురుగు కొమ్మ ,కాయలలో వెళ్లి నాశనం చేస్తుంది. ఈ పురుగు నివారణకు ప్రొపినోపాస్ 2 ఎంఎల్లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని వ్యవసాయ అధికారి కె బుజ్జి బాయి తెలిపారు.

# నెల్లూరు రూరల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు కృషి

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 3)
ప్రజలందరి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు శాసనసభ్యుడిగా కృషి చేస్తాననినెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితెలిపారు.గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు నిధులు నిల్అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులకు నిధులు ఫుల్ అన్నారు. నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, ఏ.వి.కే. ఎస్టేట్ లో 32 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు నిధులు అడిగినా ఇచ్చే పరిస్థితిలేదనిరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత అభివృద్ధి పనుల జాతర





నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రారంభమైందన్నారు. పేద, మధ్యతరగతి, సామాన్య కుటుంబాలు అధికంగా నివశించే ప్రాంతం ఈ నెల్లూరు రూరల్ నియోజకవర్గంఅనిఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిఅన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు శాసనసభ్యుడిగా కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిస్పష్టం చేశారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, తెలుగుదేశం పార్టీ నాయకులు కుకాటి హరిబాబు యాదవ్, యానాదయ్య, జమీర్, అషిక్ ఆలీ ఖాన్, విఘ్నేశ్వర రావు, ఓబుల్ రాజు, విజయ్ రెడ్డి, తురక కృష్ణ, తురక ఆనందరావు, ఖాజా, శేషయ్య, రాముడు, లక్ష్మణుడు, అయ్యప్ప, శేషారెడ్డి, అజయ్, సురేష్, విజయమ్మ, కృష్ణవేణి, మహేష్, నాగేశ్వరరావు, వంశీ, ఢిల్లీ, ఆనంద్ రావు, మస్తాన్, మున్నా, మనోహర్, రమణయ్య, దుర్గ, అఫీద్, అరిఫా, షాహిన, జనసేన నాయకులు కరీమ్, వెంకటేశ్వర్లు, విజయ్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# జీవితాలను చిద్రం చేస్తున్న ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొడదాం

## విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 3)
జీవితాలను చిద్రం చేస్తున్నా ఎయిడ్స్ వ్యాది మహమ్మారిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, వైద్యుల సలహాలతో ఆరోగ్యాలను పదిల పరచుకునేందుకు అప్రమత్తం కావాలని విజయ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మేన్ సంద్రపాటి విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ వైధ్యశాలలో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆంద్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి ఐసిటిసి, ఎయిడ్స్ పై తగు జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వైధ్యశాల సూపరిండెంట్ యాదిత్య దేవర ముఖ్య అతిధిగా పాల్గోని ప్రసంగించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు హెచ్ ఐవి పై అవగాహన కలిగి ఉండి ఆత్మ స్థైర్యంతో జీవించాలని,పరిస్దితుల ప్రభావంతో హెచ్ ఐవి వ్యాధి సోకిన వారు తమ బిడ్డలకు ఆ వ్యాధి రాకుండ వైద్యుల సలహాలతో తగు వైద్యం పోందాలని అన్నారు. ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు మాట్లాడుతు ఎయిడ్స్ వ్యాపించే మార్గాలు, హెచ్ఐవి రాకుండా తీసువాల్సి జాగ్రత్తల గురించి వివరించారు.ప్రపంచాన్ని వణికించిన ఏయిడ్స్ పై 2017 చట్టంగురించి తెలిసి, ఉచిత సలహాల కోసం1097 కుఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు సిబ్బందితో పాటు, స్వచ్చంధ సంస్ధ ప్రతినిధి తిరుమలయ్య, లింక్ వర్కర్ మహ్మద్ ఖాజా, క్షయవ్యాది సూపర్ వైజర్ సౌమ్య, ఐసిటిసి ల్యాబ్ టెక్నిషియన్ శ్రిదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు సీఎం చంద్రబాబు అండ

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎంపీ వేమిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 3)
నిరుపేదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ అండగా ఉంటారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఆయన తన నివాసంలో అందించారు. నెల్లూరు నగరానికి చెందిన చెంబేటి అనిల్ బాబు అనే వ్యక్తికి 1 లక్ష 43 వేలు, చంద్రశేఖర్ అనే వ్యక్తికి సంబంధించి 98 వేల రూపాయల విలువైన చెక్కులను సదరు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారుల సమస్యలపై వెనువెంటనే స్పందించి చెక్కులు రిలీజ్ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బాధితులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆపదలో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వీరేపల్లి అలాగాయపాలెం రైతు సేవా కేంద్రాల్లో సమాచార హక్కుల చట్టంపై అవగాహన

## మండల వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 3)
మండల పరిధిలో వీరేపల్లి, అలాగాయపాలెం రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సమాచార హక్కు చట్టం 2005 లో అమల్లోకి వచ్చింది. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరు తమకు కావలసిన సమాచారాన్ని పొందవచ్చు. సమాచార హక్కు అనగా ఏ అధికారిక కార్యాలయం నుంచి అయినా ఏ సమాచారాన్ని అయినా పొందగలిగే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. అవినీతిని అరికట్టడం ప్రభుత్వం వాటి విభాగాలు ప్రజలకు జవాబుదారీగా ఉండటం సమాచారం లో పారదర్శకత ఉండటం, ప్రభుత్వ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించడం సమాచార హక్కు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు అని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని బి. తిరుమల జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

# జనన, మరణ, శిశు మరణాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి

## జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 3)
శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వేలో కనుగొనబడిన ప్రతి జననాన్ని, మరణాలను, శిశు మరణాలను నెల వారీగా క్రమం తప్పకుండా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు పార్ట్ టైమ్ ఎన్యూమరేటర్లయిన అంగన్ వాడీ, ఆశా వర్కర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే పై ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ప్రారంభించి తగు సూచనలను అందించారు. ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరక్టర్ ఎం శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంజే షన్ ద్వారా జనన మరణాలను నమోదు చేయు విధానాన్ని వివరంచారు. ఈ కార్యక్రమంలో జనాభా గణన విభాగానికి సంబంధించిన స్టాటిస్టికల్ అధికారులు బిజు జార్జ్, మల్లిఖార్జునరావు, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాటి వీరుల ఉత్సవాల్లో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, డిశంబర్ 3)
పల్నాడు జిల్లా కారంపూడి తిరునాళ్ళ నాల్గవ రోజు మహోత్సవంలో జరిగిన కోడిపోరు కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల నియోజక వర్గం టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్నాటి బ్రహ్మనాయుడు కోడిపుంజుని, నాగమ్మ కోడిపుంజుని ఎత్తుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com